RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్ దినపత్రిక

వరంగల్ | బుధవారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 267 | సెప్టెంబర్ 24, 2025 | వెల : రూ.3-00



శ్రీ నాగేంద్ర స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తాం

2లో..





# ఆదివాసీలు దేశ మూలవాసులు

- సమ్మక్క-సారలమ్మ గద్దెల పునఃనిర్మాణం అవకాశం దక్కడం నా అదృష్టం
- రాతి కట్టడమైతేనే సమ్మక్క- సారలమ్మల కీర్తి మరో వెయ్యేళ్లు: సీఎం రేవంత్ రెడ్డి

**వేద న్యూస్, ములుగు:**

సమ్మక్క-సారలమ్మ గద్దెల పునఃనిర్మాణం అవకాశం దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నిధుల కోసం గతంలో సీతక్క ఇచ్చిన వినతిపత్రాలను అప్పటి ప్రభుత్వం పట్టించు కోలేదని, ఇప్పుడు సీతక్క నిధులు ఇవ్వటం కాదు ఆ దస్త్రాలపై ఆమె సంతకం పెడుతోందని వెల్లడించారు. గతంలో అభివృద్ధి గురించి నేతలను అడగటమే గగనమైన పరిస్థితి ఉండేదని, నిధులు అడిగితే ఏదో భిక్షం ఇస్తున్నట్లు వ్యవహరించేవారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి అంటే అద్దాల మేడలు, గోడలు మాత్రమే కాదన్న సీఎం రాతి కట్టడాలు కూడా వందల ఏళ్లు నిలబడి ఉంటాయని అన్నారు.

మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి మేడారం వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు వారికి ఆశీర్వచనం అందించారు. అంతకుముందు శ్రీ సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లకు ముఖ్యమంత్రి నిలువెత్తు (68 కిలోలు) బంగారం సమర్పించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ అసలైన అభివృద్ధి అంటే గిరిజనుల జీవనస్థితి మెరుగుపరచడమేనని అన్నారు. గిరిజనులకు అదనంగా 22 వేల ఇందిరమ్మ ఇళ్లను కేటాయించామని అని తెలిపారు. దశాబ్దాలపాటు గిరిజనులకు అన్యాయం జరిగిందని, తాము సరిదిద్దాలని భావించామని ఆయన పేర్కొన్నారు. అందుకే ప్రభుత్వం, పాలనలో గిరిజన బిడ్డలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. పాలంపేటలోని రామప్ప ఆలయం స్ఫూర్తిగా మేడారంలో కూడా రాతి కట్టడాలు నిర్మించాలని నిర్ణయించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాతి కట్టడమైతేనే సమ్మక్క-సారలమ్మల కీర్తి మరో వెయ్యేళ్లు కూడా కనిపిస్తుందని అన్నారు. మాల వేసుకున్నంత అకుంఠిత దీక్ష వందరోజుల్లోనే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కుంభమేళాకు వేల కోట్లు ఇచ్చే కేంద్రప్రభుత్వం మేడారం జాతరకు ఎందుకు ఇవ్వట్లేదు అని ప్రశ్నించారు.

**- యూపీ వైపే కాదు మా వైపు చూడండి**

ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఆలయాలు మాత్రమే కాదు సమ్మక్క-సారలమ్మ ఆలయం వైపు కూడా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని తెలిపారు. పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మ లు అని గుర్తుచేశారు. ఫిబ్రవరి 6, 2023న మేడారం నుంచే తన పాదయాత్ర మొదలుపెట్టానని చెప్పారు. సమ్మక్క-సారలమ్మ ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని, శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వెంట మంత్రులు కొండా సురేఖ,పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, గిరిజన ప్రాంత ఎంపీలు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## మేడారంలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి


- స్వాగతం పలికిన మంత్రి సీతక్క తనయుడు సూర్య

**వేద న్యూస్, ములుగు:**



ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారమ్మ లను మంగళ వారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క తనయుడు యూత్ కాంగ్రెస్ స్టేట్ లీడర్ సూర్య సీఎం రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సీతక్కతో పాటు వివిధ శాఖల మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి సమ్మక్క సారల మన దర్శించుకొని గిరిజన సంప్రదాయ పద్ధతిలో ముక్కులు చెల్లించారు. తల్లుల సన్నిధిలో కాసేపు తీరిన సీఎం రేవంత్ రెడ్డి అనంతరం వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సభలు సమావేశాలు నిర్వహించడంతోపాటు పూజాలతో ప్రత్యేక సమావేశమై మేడారం అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు.

## హైదరాబాదులో మహిళపై హత్యాచారం..



**వేద న్యూస్ డెస్క్:**

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని కిస్మత్‌పూర్‌లో తీవ్ర సంచలనం సృష్టించిన 32 ఏళ్ల మహిళ కిడ్నాప్, సామూహిక అత్యాచారం, హత్య కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. ఈ దారుణానికి పాల్పడిన ఇద్దరు ఆటో డ్రైవర్లు, ఒక కారు డ్రైవర్‌తో సహా మొత్తం ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వారం రోజుల క్రితం మహిళ మృతదేహం లభ్యం కాగా, పోలీసులు వేగంగా దర్యాప్తు చేసి నిందితులను పట్టుకున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ కేసులో గులాం దస్తగిరి ఖాన్ (26), మొహమ్మద్ ఇమ్రాన్ (25) అనే ఆటో డ్రైవర్లతో పాటు మేక దుర్గా రెడ్డి అనే కారు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మూడు రోజులుగా కనిపించకుండా పోయిన బాధిత మహిళ, సెప్టెంబర్ 14న మద్యం మత్తులో ఉండగా కారు డ్రైవర్ దుర్గా రెడ్డి కంటపడింది. ఆమెను మాటలతో నమ్మించి తన వాహనంలో ఎక్కించుకున్నాడు. ఆమెకు బీరు, బిర్యానీ కొనిచ్చి సత్మరాయ్‌లోని ఓ ఫంక్షన్ హాల్ సమీపంలోకి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం ఆమెను ఆరాంఘర్ చౌరస్తా వద్ద పిల్లర్ నంబర్ 306 దగ్గర వదిలేసి వెళ్లిపోయాడు.

అక్కడే ఉన్న ఆటో డ్రైవర్లు దస్తగిరి, ఇమ్రాన్.. ఒంటరిగా ఉన్న మహిళను బలవంతంగా తమ ఆటోలో ఎక్కించుకున్నారు. కిస్మత్‌పూర్ బ్రిడ్జి వద్దకు తీసుకెళ్లి ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమె తీవ్రంగా ప్రతిఘటించడంతో, నిందితుడు ఖాన్ కర్రలతో విచక్షణారహితంగా దాడి చేసి ఆమెను హత్య చేశాడు. తర్వాత మృతదేహాన్ని పొదల్లో పడేసి అక్కడి నుంచి పరారయ్యారు. రెండు రోజుల తర్వాత స్థానికులు కుళ్లిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన రాజేంద్రనగర్ పోలీసులు, సైబరాబాద్ స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ ఘటనా స్థలానికి వెళ్లే మార్గాల్లోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఓ ఆటోలో మహిళను తీసుకెళుతున్న దృశ్యాల ఆధారంగా నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు నేరాన్ని అంగీకరించారు. వారిచ్చిన సమాచారంతో, మహిళను మొదట ఆరాంఘర్ వద్ద వదిలివెళ్లిన కారు డ్రైవర్ దుర్గా రెడ్డిని కూడా అరెస్ట్ చేశారు. విచారణలో తాను కూడా ఆమెపై లైంగిక దాడి చేసినట్లు దుర్గా రెడ్డి ఒప్పుకున్నాడు. అరెస్టయిన ముగ్గురు నిందితులపై గతంలోనూ దొంగతనాలు, దాడులకు సంబంధించిన పలు కేసులు నమోదై ఉన్నాయని పోలీసులు తెలిపారు.

## గంజాయి రవాణా, విక్రయాలు చేస్తే కఠిన చర్యలు



**వేద న్యూస్,రాజన్న సిరిసిల్ల:**

జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ లలో నమోదైన 45 కేసుల్లో నిందితుల నుండి స్వాధీనంచేసుకున్న ప్రభుత్వ నిషేధిత 14.945 -కిలోల గంజాయిని ఎన్ డి పి ఎస్ చట్ట ప్రకారం జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ దహనం చేశారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్ డి పి ఎస్ యాక్ట్ లోని నియమనిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదు చేయనడిన గంజాయిని దహనం చేయడం జరిగిందని,జిల్లాలో గంజాయి రవాణాను పోలీసులు సమర్థవంతంగా నిరోధిస్తున్నారని, గంజాయి వంటి మత్తు పదార్థాలను రవాణా చేసిన, అమ్మిన, సేవించిన కఠిన చర్యలు తప్పపవని హెచ్చరించారు.

జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల పట్ల కళాశాలల్లో పాఠశాలల్లో ప్రజల్లో,ఆవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,అక్రమ గంజాయి రవాణాపై నిరంతరం నిఘా ఉంచుతూ నార్కోటిక్ జాగిలలతో విస్తృత తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఎవరైన గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ. తెలిపారు.ఎస్పీ వెంట సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, డీసీఆర్బీ సి.ఐ నాగేశ్వరరావు, ఆర్.ఎస్.ఐ రాజు, సిబ్బంది పాల్గొన్నారు .

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించండి

- కమిషనర్ చాహాత్ బాజ్ పాయి



**వేద న్యూస్, వరంగల్:**

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.గ్రేటర్ నగర పరిధిలోని పలు ప్రాంతాలలో అభివృద్ధి పనులు పూర్తయిన నేపథ్యంలో వాటికి బిల్లుల చెల్లింపుల కోసం కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ గ్రేటర్ వరంగల్ పరిధిలోని 31 వ డివిజన్లోని దీన్ దయాల్ కాలనీ, 50 వ డివిజన్లోని ఇందిరాకాలనీ,రాంపూర్ జవహర్ కాలనీ గోపాల్పూర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి డ్రైన్ లు,రోడ్ల నిర్మిత సంబంధ పనుల ప్రమాణాలను ఎం బి బుక్ ల ప్రామాణికంగా కొలతలు వేయించి ధ్రువీకరించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాంపూర్ ప్రాంతంలో బల్దియా ఉద్యనవనాల విభాగం ద్వారా సెంట్రల్ మీడియన్ లో ఏర్పాటు చేస్తున్న మొక్కలను కమిషనర్ పరిశీలించి సమర్థ నిర్వహణకు సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఈఈ రవి కుమార్, డీఈ రాగి శ్రీకాంత్, రాజ్ కుమార్, సారంగం, ఏఈ మేనక, హార్టికల్చర్ ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోంది



**వేద న్యూస్ డెస్క్:**

రాజకీయ లబ్ధి కోసం ఎన్నికలు నిర్వహిస్తే బీసీలకు అన్యాయం జరుగుతుందన్న కవిత తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక ఆరోపణలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల తేదీలను ప్రకటించడానికి ముందే, రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వే వివరాలను ప్రతి గ్రామ పంచాయతీ వారీగా

మిగతా 3వ పేజీలో..

## ఎన్నికలకు సిద్ధంగా ఉండండి

**వేద న్యూస్ డెస్క్:**



స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని బీఆర్ఎస్


మిగతా 3వ పేజీలో..

వేద న్యూస్

బుధవారం సెప్టెంబర్ 24, 2025

# శ్రీ నాగేంద్ర స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తాం

**వేద న్యూస్, కరీమాబాద్:**




ఉర్సు శ్రీ నాగేంద్ర స్వామి దేవాలయ అభివృద్ధికి నూతనంగా ప్రమాణం చేసిన ఆలయ కమిటీ సభ్యులు కృషి చేయాలని 41 డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ కోరారు. వరంగల్ నగరంలోని ఉర్సు కరీమాబాద్ లో ఉన్న శ్రీ నాగేంద్ర స్వామి దేవస్థానానికి రాష్ట్ర అటవీ పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నూతన పాలకవర్గాన్ని నియమించారు. 41, 42 డివిజన్ కు సంబంధించిన భక్తులను ఈ కమిటీలో ఉన్నారు. ఆలయ ఫౌండర్, చైర్మన్ గా తోట నరసయ్య లింగం, డైరెక్టర్లుగా విలాసాగరం సంధ్య, ఈదుల లావణ్య, వడ్లకొండ జగన్నాథం, వనం వేణు, శంకేసి అనిల్ కుమార్ లను నియమించారు. ఆలయ ప్రాంగణంలో నూతనంగా నియమించబడ్డ చైర్మన్ మరియు డైరెక్టర్లు తో ఆలయ ఈవో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడ్డ కమిటీ సభ్యులను స్థానికులు బంధుమిత్రులు శాలువాలు పూల దండలతో సన్మానించారు. ఆలయ అభివృద్ధికి మంత్రి సురేఖ ప్రత్యేక నిధులు కేటాయించిందని, నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన పాలకవర్గం ఆలయ అభివృద్ధిలో కృషి చేయాలని మరిన్ని నిధులు తీసుకువచ్చి ఆలయ విస్తరణకు కృషి చేయాలని కార్పొరేటర్ పద్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, మాజీ కార్పొరేటర్ కత్తెర శాల వేణు, కనకదుర్గ గుడి చైర్మన్ మీసాల ప్రకాష్, కంటెస్టెంట్ కార్పొరేటర్ ఇనాయత్ అత్తర్, బత్తిని అఖిల్, ఈదుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల కమిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా శ్రీకాంత్

**వేద న్యూస్, శాయంపేట:**



హన్మకొండ జిల్లా శాయంపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా గట్లకానిపర్తి గ్రామానికి చెందిన యువకుడు బొమ్మకంటి శ్రీకాంత్ ఎన్నికయ్యారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నతాధికారులు దృష్టి కి తీసుకెళ్ళి చేపించారు .స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో గట్లకానిపర్తి లో అంబేద్కర్ విగ్రహం, ప్రయానికుల సౌకర్యార్థం బస్ షెల్టర్ నిర్మాణం చేయడం వంటివి చేపించి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారికి అందాల్సిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రీకాంత్ చేస్తున్నటువంటి కార్యక్రమాలను గుర్తించి జిల్లా కాంగ్రెస్ కమిటీ శాయంపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు గౌర్రె మహేందర్ అందించారు .ప్రజా ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు శాయంపేట మండల స్థాయిలో అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. బుధవారం రోజున ఎస్సీ కమీషన్ చైర్మన్ భూపాలపల్లి పర్యటనలో భాగంగా మాందారిపేట సెంటర్లో ఎస్సీ సబ్ ప్లాన్స్ గురించి తెలియజెశారు.కావున మండలం లోని అన్ని గ్రామాలకు చెందిన ఎస్సీ యువకులు పెద్దలు అధిక సంఖ్యలో హాజరై మీ మీ అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు.

# అదనపు బ్రేకర్ల ఏర్పాటు

**వేద న్యూస్, ఇబ్రహీంపట్నం:**



ఇబ్రహీంపట్నం మండలం యమపూర్,వేములకుర్తి, గ్రామాలలోని వినియోగదారులకు, రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరలో అంతరాయం రాకుండా ఉండేందుకు అదనపు బ్రేకర్ల ఎర్పాటు చేసినట్లు జగిత్యాల ఎన్పీడీసిఎల్ ఎస్ఈ సుదర్శనం తెలిపారు. 33/11 కేవి సబిస్టెషన్ లలో పిడర్లకు బ్రెకర్లను స్దానిక అదికారులు,సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్ఈ సుదర్శనం,మాట్లాడుతూ సబిస్టెషన్లలో, రూ. 20 లక్షలతో రెండుబ్రెకర్లను ఏర్పాటు చేసి వినియోగదారులకు మరింత నాణ్యమైన విధ్యుతు ను అందిస్తున్నమని తెలిపారు.అన్ని సబ్టేషన్ లకు రెండవ ప్రత్యామ్నాయ 33కేవీ అంతర్గత లైన్లు నిర్మాణం చేస్తున్నామని అందులో దాదాపు 70 శాతం పూర్తి చేశామని తెలిపారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో సైతం అత్యంత తక్కువ సమయంలో రెండవ లైన్ నుండి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని తెలిపారు. రైతులు మోటారు పంపుసెట్లకు కెపాసిటర్ లు బిగించుకొని ఓవర్ లోడ్ లో ఓల్టేజ్ సమస్యలు అధిగమించవచ్చని, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోకుండా రక్షించుకోవచ్చని, అందుకు రైతులు సహకారం అందించాలని కోరారు. రైతులకు లోడు భారం ఉంటే సిబ్బందిని ఆశ్రయిస్తే మరో ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయిస్తామన్నారు.అనతరం ఉన్నత అదికారులను విధ్యుత్ సిబ్బంది శాలువలతో సన్మాణించారు. ఈకార్యక్రమంలో మెట్ పల్లి డివిజన్ డిఈ మధుసూదన్,డిఈ ఎంఆర్ టి రవిందర్ ,ఎడి ఎస్పి యం అనిల్ కుమార్, ఇంచార్జి ఎడిఈ అమరెందర్,ఇబ్రహీంపట్నం ఎఇ సతిష్, సబ్ ఇంజనీర్, రాజేశ్, ఎస్ ఎల్ ఐ పుల్లూరి సాంబమూర్తి,లైన్ మైన్ కోలిపాక రాజు, తంగళ్ళ పెళ్ళి శ్యామ్ ,అపరేటర్ శ్రీధర్, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెగులు సోకిన పొలాలను సందర్శించిన ప్రణీత

**వేద న్యూస్,బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల లోని దుండ్రపల్లి గ్రామంలో బ్యాక్టీరియా ఎండాకు తెగులు సోకిన వరి పొలాన్ని మండల వ్యవసాయ అధికారి కె.ప్రణీత, వ్యవసాయ విస్తీర్ణ అధికారి లక్ష్మణ్, పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ వానాకాలం లో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండి వరిలో బ్యాక్టీరియా ఎండాకు తెగులు గమనించామని తెలిపారు . పిలక దశ లో ఆకులపై పసుపు రంగు మచ్చలు ఏర్పడి, వీటి చుట్టూ నీటి డాగు మచ్చలుగా ప్రారంభమై అంచుల వెంబడి అలలు మాదిరిగా పై నుండి క్రమేపీ మట్టల దాక వ్యాపిస్తాయి. ఆకుల అంచులు పూర్తిగా ఎండిపోయి మధ్యభాగం మాత్రం పచ్చగా ఉంటుంది.తెగుల ఉధృతి పెరిగే కొద్ది ఎండు చారలు ఒకదానితో ఒకటి కలుస్తూ వ్యాపిస్తుంది. ఈ తెగులు కలుగ చేసే బ్యాక్టీరియా నేలలో, మొక్కల అవశేషలలో, కలుపు మొక్కల లో జీవించి పంట కాలంలో పైరును ఆశిస్తుంది.సాగు నీటి ప్రవాహంతో, గాలితో కూడిన వర్షంతో ఈ బ్యాక్టీరియా ఒక పొలం నుండి వేరొక పొలానికి వ్యాపిస్తుంది. దీని నివారణకు తెగులు సోకిన పొలం నుండి సాగు నీటిని మురుగు కాల్వల ద్వారా బయటకి పంపాలి. యూరియా వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని సూచించారు.

## ఎనిమిది జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ హెచ్చరిక

**వేద న్యూస్ డెస్క్:**

ఆంధ్రప్రదేశ్‌లో రాగల మూడు గంటల పాటు పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ముఖ్యంగా ఉత్తరాంధ్రలోని నాలుగు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేయడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించిన వివరాల ప్రకారం.. విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నందున రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఈ జిల్లాల ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు.

అదేవిధంగా, శ్రీకాకుళం, కోనసీమ, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తూ ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. తిరుపతి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, ఈ ప్రాంతాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు, పశువుల కాపరులు వెంటనే సురక్షిత భవనాల్లోకి వెళ్లాలని ప్రఖర్ జైన్ సూచించారు.



## కళ్యాణలక్ష్మి, సిఎంఆర్ఎఫ్

# చెక్కుల పంపిణీ

**వేద న్యూస్,ఇబ్రహీంపట్నం:**

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఆరోపించారు. ఎంపిడీవో కార్యాలయంలో సుమారు 38 లక్షల విలువ గల కళ్యాణలక్ష్మీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రగతి కుంటుపడిందని అన్నారు. కరోనా కష్ట కాలంలోనూ కేసీఆర్ పెన్షన్‌లు అందించారని, సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను విస్మరించారని విమర్శించారు. కల్లబొల్లి మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఎద్దేవా చేశారు. యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,కేసీఆర్ హయాంలో యూరియా కొరత లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్క హామీని సీఎం రేవంత్ రెడ్డి నేరవేర్చలేదని దుయ్యబట్టారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం పోయిందని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్‌ను ఆదరించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరారు.

# మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**వేద న్యూస్,బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వరద వెల్లి, గ్రామానికి చెందిన గొర్ల కాపరి మొగిలి మల్లయ్య, అనే వ్యక్తి గొర్లు కాస్తున్న సందర్భంలో సోమవారం సాయ ంత్రం అకస్మాత్తుగా పిడుగు పాటు వల్ల మరణించారు. మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబాన్ని అన్ని రకాలుగా తక్షణమే ప్రభుత్వ పరంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అన్ని విధాలుగా ఆదుకోవాలని బోయినిపల్లి మండల సిపిఎం పార్టీ పక్షాన విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రకృతి వైపరీత్యాల పిడుగుపాటు సంఘటన నేపథ్యంలో పిడుగుపాటు బాధిత కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని మండల సిపిఎం పార్టీ పక్షాన పత్రిక ముఖంగా,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజల శ్రీధర్, నాయకులు రామాంఛ అశోక్ , కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 12ని సవరించాలి



**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం బిల్డింగ్, అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా లేబర్ అధికారి (ఏ ఎల్ ఓ) నజీర్,కి పలు డిమాండ్లతో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు గీస బిక్షపతి , కార్యదర్శి ఎగమంటి ఎల్లారెడ్డి, మాట్లాడుతూ నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని నిర్మాణ రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న కార్మికుల సంక్షేమం కొరకు చేపట్టిన అనేక ఐక్య పోరాటల ఫలితంగా,1996 భవన నిర్మాణ కార్మిక చట్టం ఏర్పడిందని, దేశవ్యాప్తంగా ఈ వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాలను సాధించుకున్నామని తెలిపారు. వెల్ఫేర్ బోర్డులో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన నూతన విధానాల వలన కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అదేవిధంగా ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాల వలన నిర్మాణరంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు సరియైన ఉపాధి లేకుండా పోతుందని అన్నారు. ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు నిధులను పక్కదారి పట్టించే విధంగా వెల్ఫేర్ బోర్డు స్కీం లకు సంబంధించి ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెప్పే విధంగా తీసుకొచ్చిన జీవో నెంబర్ 12 వలన కార్మికులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 12 ని సవరించాలని లేకుంటే రానున్న రోజుల్లో కార్మికులందరిని ఐక్యం చేసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈసంపెల్లి రాజెలయ్య, సావనపల్లి ప్రభాకర్, దేవయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాల రాష్ట్ర వైస్ చైర్మన్‌గా రమేష్




**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం ఈనెల 26 వ తేదీన రవీంద్రభారతిలో వీరనారి చాకలి ఐలమ్మ, జయంతి ఘనంగా అధికారికంగా ప్రభుత్వం తరపున నిర్వహించనున్నారు. ఐలమ్మ జయంతి ఉత్సవాలకు రాజన్న సిరిసిల్ల జిల్లా రజక సంఘం అధ్యక్షుడు దుబ్బాక రమేష్, తెలంగాణ రాష్ట్ర ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైనందుకు బోయినిపల్లి రజక సంఘం తరుపున హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోంది

బయటపెట్టాలని ఆమె మంగళవారం డిమాండ్ చేశారు. కులగణన సర్వే వివరాలను రహస్యంగా ఉంచి, బీసీ రిజర్వేషన్లను తమకు అనుకూలంగా ఖరారు చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆమె ఆరోపించారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆమె ఒక పోస్ట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తమకు అనుకూలమైన ప్రాంతాల్లో రిజర్వేషన్లు ఖరారు చేసుకునేందుకే ఇలాంటి ప్రయత్నాలు చేస్తోందని ఆమె విమర్శించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం హడావుడిగా ఎన్నికలు నిర్వహిస్తే బీసీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కవిత హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల తేదీలను ప్రకటించేలోపే కులగణన వివరాలను బహిర్గతం చేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆమె అన్నారు. "బీసీ రిజర్వేషన్లను పెంచేందుకు తెలంగాణ జాగృతి మొదటి నుంచి చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రిజర్వేషన్లు పెరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని కవిత తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారన్న కారణంతో బీఆర్ఎస్ అధినేత, ఆమె తండ్రి కేసీఆర్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత కవిత, తెలంగాణ జాగృతి కార్యక్రమాలపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు.

## కాంగ్రెస్ ప్రజలపై పన్నుల భారం మోపింది



– ఎంపీ రఘునందన్‌రావు

**వేద న్యూస్ డెస్క్:**

విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గా మల్లేశ్వరస్వామి ని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఇవాళ(మంగళవారం) దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం మీడియాతో ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడారు. అమ్మవారి ఆలయంలో దర్శన ఏర్పాట్లు చాలా బాగున్నాయని వివరించారు. దసరా ఏర్పాట్లు బాగా చేసిన కలెక్టర్, ఆలయ సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఆలయ కమిటీలు ఇంకా వేసినట్లు లేదని, త్వరలో వేస్తారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు ఎంపీ రఘునందన్‌రావు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2025లో దసరా, దీపావళి పండుగలను జీఎస్టీ రూపంలో ముందుగానే తీసుకువచ్చారని ఉద్ఘాటించారు. కొంతమంది తెలివి లేని వాళ్లు జీఎస్టీ గురించి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. వాళ్లందరికీ మంచి బుద్ధి ప్రసాదించాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు. జీఎస్టీ రూపంలో గతంలో ప్రజలపై విపరీతమైన భారాలు వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మండిపడ్డారు. గతంలో కాఫీ మీద కూడా జీఎస్టీ 28 శాతం ఉండేదని గుర్తుచేశారు. దేశ ప్రజల కోసం పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి నిండు నూరేళ్లు ఆయుష్షు ఇవ్వాలని అమ్మవారిని కోరుకున్నానని పేర్కొన్నారు. 4 స్లాబులుగా ఉండే జీఎస్టీని 2 శ్లాబులుగా చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకే దక్కుతుందని ఎంపీ రఘునందన్‌రావు పేర్కొన్నారు

# జీఎస్టీ తగ్గించడం చారిత్రక నిర్ణయం

**వేద న్యూస్,బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించేందుకు, భారత ప్రధాని నరేంద్ర మోడీ, జి ఎస్ టి స్లాబ్‌లను తగ్గిస్తూ చారిత్రక నిర్ణయం తీసుకున్నారు.కొత్త జి ఎస్ టి స్లాబ్‌లు ఈరోజు నుండి అమలులోకి వచ్చిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఎడపల్లి పరుశురామ్, నాయకత్వంలో మంగళవారం పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని వస్తు అలాగే సేవల పన్ను (జి ఎస్ టి) నిర్మాణాన్ని సులభతరం చేస్తూ ఇప్పుడు రెండు ప్రధాన స్లాబ్‌లు , 5 శాతం అలాగే 18 శాతం అలాగే విలాసవంతమైన వస్తువులు కోసం అధిక రేటు మాత్రమే కొనసాగించనుందని తెలియజేశారు.ఈ సవరణల వల్ల ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం సుమారు ఒక లక్ష కోట్లు ఆదాయ నష్టం తలెత్తవచ్చు. అయినప్పటికీ, వినియోగం పెరగడం, పన్ను చెల్లింపులో క్రమశిక్షణ మెరగడం వలన రాష్ట్రాలు నికర లాభదారులుగానే ఉంటాయి అని కేంద్రం హామీ ఇచ్చింది. ప్రతిరోజూ వినియోగించే వస్తువులు, సేవలపై పన్ను తగ్గడంతో ఇంటి ఖర్చులు తగ్గుతాయి. చిన్న వ్యాపారాలకు పన్ను విధానం సులభతరం అవ్వడం వలన వ్యాపారవేత్తలకు ఊతం లభిస్తుంది, ఉద్యోగావకాశాలు పెరుగుతాయని తెలియజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ప్రజల సంక్షేమాన్ని తాత్కాలిక ఆదాయ నష్టాల కంటే ప్రాముఖ్యతనిచ్చి మరోసారి ధైర్యవంతమైన నిర్ణయం తీసుకున్నారు.

"జి ఎస్ టి తగ్గింపు"ను ఈ దీపావళి కానుక ద్వారా మోడీ, నాయకత్వం మళ్లీ ప్రజల జీవన సౌలభ్యాన్ని, వ్యాపార, సౌలభ్యాన్ని కాపాడింది.అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్, ప్రతిపాదించిన సుంకాలు (తారీఫస్) ప్రపంచ వాణిజ్యాన్ని ప్రభావితం చేసినా, ఈ దేశీయ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థను బలపరుస్తాయాని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి , సీనియర్ నాయకులు బొంగోని అశోక్ గౌడ్, స్వామి కుమార్ ,సుంకపాక ప్రభు, మెరుపుల గంగాధర్, మిరియాల శరత్ ,సారంపల్లి రాజు ,కందారపు వెంకటేష్ ,కళ్యాణం అనిల్ , రాచర్ల రాజేశం ,నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికలకు సిద్ధంగా ఉండండి

సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు హామీ ఇచ్చారు. ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి ఆధ్వర్యంలో మాజీ మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని ఆయన బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో బీఆర్ఎస్ జెండా రెపరెపలాడించాలని సూచించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన దొంగ హామీలను గడపగడపకూ వివరించాలని హరీశ్ రావు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను గ్రామాల్లో గడపగడపకూ వివరించాలని హరీశ్ రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినందుకు ఎంతలా ఇబ్బంది పడుతున్నారో ప్రజలకు వివరించాలని సూచించారు.

# కాంగ్రెస్ చిల్లర వేషాలు వేస్తోంది..

### - కామారెడ్డి లో వరద నష్టం అంచనాపై రీ సర్వే చేయాలి - ఎంపీ అర్వింద్ ఫైర్

**వేద న్యూస్ డెస్క్:**

నిజామాబాద్: కామారెడ్డి లో వరద నష్టం అంచనాపై రీ సర్వే చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపూరి అర్వింద్ సూచించారు. కామారెడ్డిలో వరద నష్టానికి ఒక్క పైసా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వాడుకుంటోందని గుర్తుచేశారు. మాధవనగర్, మామిడిపల్లి, అర్సపల్లి రైల్వే బ్రిడ్జిల కోసం బీజేపీ ఉద్యమాలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా మూడు ప్రాంతాల్లో ఆందోళనలు చేయాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వరద నష్టం నిధులను ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర వేషాలు వేస్తోందని విమర్శించారు ఎంపీ ధర్మపూరి అర్వింద్.

ఇవాళ(మంగళవారం) నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపూరి అర్వింద్ మీడియాతో మాట్లాడారు. కామారెడ్డిలో వరద నష్టం ఇవ్వకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని నిలదీశారు.కేసీఆర్ ప్రభుత్వం మాదిరిగానే చిల్లర వేషాలనూ కాంగ్రెస్ కూడా వేస్తోందని ధ్వజమెత్తారు. నిజామాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షులు, ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నా పెండింగ్ పనులకు నిధులు ఎందుకు తేవడం లేదని ప్రశ్నించారు. కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని.. ఆల్మట్టి పెంపుపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తేల్చుకోవాలని ఎంపీ ధర్మపూరి అర్వింద్ సవాల్ విసిరారు



# నిజామాబాద్‌లో భారీ దొంగతనం

**వేద న్యూస్ డెస్క్:**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ చోరీ జరిగింది. తాళం వేసిన ఇంటిని టార్గెట్ చేసుకున్న దుండగులు ఇంటి యజమానులు బయటకు వెళ్లి తిరిగి వచ్చేలోపు బీరువాలో ఉన్న బంగారు నగలు అపహరించారు. నాగారం ప్రాంతంలోని బ్రాహ్మణ కాలనీలో నివాసం ఉండే పవన్ శర్మ అనే వ్యక్తి సోమవారం సాయంత్రం ఇంటికి తాళం వేసి పూజలు చేసేందుకు బయటకు వెళ్ళాడు. రాత్రి ఆయన తిరిగి వచ్చేలోపు ఇంటి తాళం ధ్వంసం చేసి ఇంట్లోని వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉండడంతో అనుమానం కలిగి పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఇంట్లోని బీరువా ధ్వంసం చేసి ఉండడంతో అందులో ఉన్న 30 తులాల బంగారు నగలు చోరీకి గురైనట్లుగా బాధితుడు పోలీసులతో తెలిపాడు. చోరీ జరిగిన తీరును పరిశీలించిన సీఐ ఆధారాలు సేకరించేందుకు క్లూస్ టీం ను రప్పించారు. చోరీ విషయం తెలియడంతో నిజామాబాద్ సిసిఎస్ ఎసిపి నాగేంద్ర చారి ఘటనా స్థలానికి వెళ్లి చోరీ జరిగిన తీరును పరిశీలించారు. బాధితుని ఫిర్యాదు మేరకు ఐదవ తాన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

నగరంలోని ఐదవటానికి పోలీస్ స్టేషన్ పరిధిలో గత ఐదు రోజుల వ్యవధిలో రెండు భారీ చోరీలు జరగడం పోలీసులకు సవాలుగా మారినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈనెల 18వ తేదీన బాబన్ సహా పహాడి ప్రాంతంలోని ఓ ఇంట్లో సైతం దుండగులు కిటికీ గ్రిల్ తొలగించి ఇంట్లోని పది తులాల బంగారు నగలతో పాటు సుమారు పది లక్షల వరకు కరెన్సీ నోట్లు ఎత్తుకుపోయిన విషయం తెలిసిందే. ఐదు రోజుల క్రితం జరిగిన చోరీలో దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపినప్పటికీ అందులో ఇంకా ఎలాంటి పురోగతి రాలేద సమాచారం.

## ప్రియుడి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న వివాహిత

వేద న్యూస్ డెస్క్ :

హైదరాబాద్ నగరంలో వివాహేతర సంబంధం ఒక మహిళ ప్రాణం తీసింది. ఆ మహిళ తన ప్రియుడి ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. హైదరాబాద్‌లోని నాగోల్ పరిధిలో నివాసం ఉంటున్న అనిల్ నాయక్ (24) తో మహబూబాబాద్ జిల్లా రెడ్యాల గ్రామానికి చెందిన ఒక మహిళకు (38) పరిచయం ఏర్పడింది. ఇది క్రమంగా వివాహేతర సంబంధానికి దారితీసింది. కొద్ది రోజుల క్రితం ఆమె తన మూడేళ్ల కుమారుడికి వైద్యం చేయిస్తానని ఇంట్లో చెప్పి నాగోల్ ప్రాంతంలోని ప్రియుడి ఇంటికి వచ్చింది. రెండు రోజులుగా ఆ మహిళ ప్రియుడి ఇంట్లోనే ఉంటోంది. సంఘటన జరిగిన సమయంలో అనిల్ కూరగాయల కోసం బయటకు వెళ్ళాడు. తిరిగి ఇంటికి వచ్చేసరికి ఆ మహిళ బాత్రూంలో హ్యాంగర్‌కు చీరతో ఉరివేసుకుని కనిపించింది. ఆమె ఆత్మహత్యకు ప్రయత్నించడం గమనించిన అనిల్ వెంటనే తలుపులు పగలగొట్టి లోపలకి వెళ్ళాడు. అప్పటికే ఆమె తుదిశ్వాస విడిచింది. చుట్టుపక్కల వారిని సహాయం కోసం పిలిస్తే పరువు పోతుందని భావించిన అనిల్, ఆమె చీరతో ఉరివేసుకుంటున్నట్లు చూసినప్పటికీ ఎవరికీ చెప్పలేదు. భయపడిన అనిల్ ఆ తర్వాత తన చేతిని కోసుకుని ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించాడు. అనంతరం అతడు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. మహిళ మృతికి అనిలే కారణమని, అతడిని కఠినంగా శిక్షించాలని మహిళ కుటుంబ సభ్యులు, బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

వేద న్యూస్

బుధవారం సెప్టెంబర్ 24, 2025

# సంపాదకీయం

ఎన్నికల కమిషన్ ఏం చేస్తోంది?

లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ లేవనెత్తిన ఓట్‌చోరీ నినాదం దేశవ్యాప్తంగా ఎంత చర్చగా మారిందనేది తెలిసిందే. తాజాగా మరోసారి ఆయన ఎన్నికల కమిషన్‌పై విమర్శలు గుప్పించారు. అయినప్పటికీ ఈసీ నుంచి సమాధానం రాలేదు.అసలు ఎన్నికల కమిషన్ ఏం చేస్తోంది? దీనిపై ఎవరూ ఏమీ మాట్లాకపోవడంతో, ఇది ప్రజలకేమీ సంబంధంలేని వ్యవహారంగా రాజకీయరంగు పులుముకొంటోంది. దొంగ ఓట్ల చేరిక మొదలు కొందరి ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగించేస్తున్నారని రాహుల్ చెబుతుంటే దీనికి పూర్తి వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ఈసీకి ఉందా,లేదా?ఈ వ్యవహారంపై నిజం ఏమిటన్నది రాహుల్‌గాంధీ ప్రశ్నలకు కాకపోయినా దేశ ప్రజానికానికైనా జవాబు చెప్పాలి.ఎందుకంటే, ప్రభుత్వాలను ప్రజలు తమ ఓటు ద్వారా ఎన్నుకొనేలా ఎన్నికలు నిర్వహించేది ఈసీ. అలాంటి ఎన్నికలపై అనేక అనుమానాలు వస్తుంటే వాటికి ఈసీ వివరణ ఎంతో అవసరం. అదిచ్చే క్లారిటీతోనే తమ ఓటుతోనే ఎన్నికైన ప్రభుత్వం వచ్చిందన్న భరోసా ప్రజల్లో పెరుగుతుంది. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికి కొన్ని అనేకమార్లు వివిధ రాష్ట్రాల్లో ఈసీ అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించింది. కేంద్రంలో ప్రభుత్వం కోసం ఎన్నికలు జరుగుతూ వస్తున్నాయి. ఇన్నిసార్లు ఎన్నికలు జరిగినా ఈసీ మీద ఈస్థాయిలో ఎవరూ ఆరోపణలు ఎప్పుడూ రాలేదు. ఇప్పుడ రాహుల్‌గాంధీ వేస్తున్న ప్రశ్నలు ఈసీ మూలాలనే ప్రశ్నిస్తున్నాయి, కమిషన్ ఉనికినే సవాల్ చేసేలా ఉన్నాయి. అయినా ఈసీ అంతపెద్దగా రియాక్ట్ కావడం లేదన్న చర్చ అయితే అంతటా నడుస్తోంది. ఈసీ అంటే సర్వ స్వతంత్ర సంస్థ. అంతేకాదు రాజ్యాంగబద్ధమైనది కూడా. అలాంటి సంస్థ మీద ప్రతిపక్షనేత ఇంత సీరియెస్ విమర్శలు చేస్తూ ఆధారాలతో సహా వెల్లడిస్తుంటే జవాబు చెపాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌కు లేదా అన్నదే ఇక్కడ ప్రశ్న. తీవ్రమైన చర్చ జరిగాక ఆగస్టు పదిహేడున ఒకసారి ఈసీ ప్రెస్‌మీట్ పెట్టి ”రాహుల్ గాంధీ చేసిన విమర్శలు తప్పు. ఆయన దగ్గర ఆధారాలుంటే అఫిడవిట్ రూపంలో ఇవ్వాలి. లేదంటే క్షమాపణలు చెప్పాలి” అని ఎన్నికల ప్రధానాధికారి అన్నారు. ఆ తర్వాత ఈసీ తరఫున మళ్లీ ఎవరూ ప్రెస్ ముందుకు రాలేదు. ఇక దీనిపై ట్వీట్లతోనే ఖండిస్తున్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల తరఫున ప్రశ్నించే హక్కు విపక్షాలకు ఉంటుంది. ఓట్‌చోరీ వ్యవహారంపై ఇప్పుడు రాహుల్‌గాంధీ సంధించే ప్రశ్నలు కూడా అదే కోణంలో చూడాలి. కానీ బీజేపీ అలా చూడకపోవడం బాధాకరం. ప్రజల్ని తప్పుతోవ పట్టించేందుకు రాహుల్ ప్రయత్నిస్తున్నాడని, ఆయనకు రాజ్యాంగం మీద గౌరవం లేదని, చెప్పే మాటలు అర్థం లేనివని ఏవేవో వ్యాఖ్యానిస్తున్నది. ఎక్కడెక్కడ ఓట్లు చోరికి గురయ్యాయో, ఎక్కడ తొలగించారో సాక్ష్యాలతో సహా వివరిస్తుంటే కల్లబొల్లి కబుర్లతో కాలయాపన చేస్తున్న బీజేపీని మాటలనే ప్రజలు విశ్వసించడం లేదని ఆ పార్టీ నాయకులు గ్రహించడం లేదు. ఓట్ చోరీ జరగలేదని బీజేపీ రుజువు చేయచ్చు కదా? దీనిపై ఎలా ముందుకెళ్లినా తమకే నష్టమన్న రీతిలో ఆ పార్టీ ఆలోచిస్తోందని అర్థమవుతోంది. పైగా బీహార్ ఎన్నికలు దగ్గర పడిన తరుణంలో దీన్నుంచి ఎలాగైనా గట్టెక్కాలనే ఆందోళనలో ఉంది. ఇలాంటి సందర్భంలో ఈసీ ఎందుకు మాట్లాడం లేదు? దీన్నిబట్టి చూస్తే రాహుల్ ఆరోపించినట్టుగా బీజేపీ– ఈసీ బంధం బాగా ధృఢంగా సాగుతోందన్నట్టే కదా. లేదంటే ఆరోపణలన్నింటికి సమాధానం చెప్పాలి. రాహుల్ చేసిన ఆరోపణలను సుమోటోగా స్వీకరించాలి, విచారణ చేపట్టాలి.ఆయన చేసిన ఆరోపణలు తప్పయితే చర్యలు తీసకునే అధికారం ఈసీకి ఉంది. మరి అలాంటప్పుడు జంకడం దేనికి? ఈసి, బీజేపీ కుమ్మక్కయిందని ఇట్టే అర్థమవుతోంది. కానీ,ఒక్క విషయం ఈసీ గుర్తెరగాలి. ఈ రోజు రాహుల్, రేపు మరొకరు ఎవరైనా ఇలాంటి ఆరోపణలు చేస్తే ఇదే తరహాలో ఖండించి ఊరుకుంటే ఈ దేశ ఓటర్ల మదిలో అనేక సందేహాలు గూడు కట్టుకుంటాయి. అలా జరగడానికి అవకాశమివ్వకూడదు. ఎన్నికలు వస్తాయి..పోతాయి, రాజకీయ పార్టీలు కూడా గెలుస్తాయి..ఓడుతాయి, కానీ ప్రజాస్వామ్యం నిలబడాలి. అది జరగాలంటే ఎన్నికల వ్యవస్థ బలంగా ఉండాలి, దానిపై అనుమానాలు, అపోహలు ఉండకూడదు, రాకూడదు. అలా జరగొద్దని ఈసీ భావించాలి. ఓట్ చోరీ.. ఓట్ల తొలగింపుపై ఇప్పటికైనా ఎన్నికల కమిషన్ దేశానికి సరైన సమాధానం చెప్పాల్సిన అవసరం ఉన్నది.

## తగ్గిన ఉత్పత్తులతో 'జీఎస్టీ స్టోర్' ప్రత్యేక సెక్షన్ ప్రారంభించిన అమెజాన్




**వేద న్యూస్ డెస్క్:**

కేంద్రం ప్రతిష్టాత్మకంగా చేసిన జీఎస్టీ సంస్కరణలకు సంబంధించి కస్టమర్లకు ప్రయోజనాలను అందించేందుకు ఈ–కామర్స్ సంస్థలు చర్యలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగానే అమెజాన్ ఇండియా కూడా తగ్గిన పన్నుల గురించి కస్టమర్లకు తెలిసేలా ప్రత్యేక సెక్షన్‌ను తీసుకొచ్చింది. పన్నులు తగ్గిన ఉత్పత్తులు విడిగా కనిపించేలా 'జీఎస్టీ స్టోర్ ' పేరుతో సెక్షన్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలు, ఇతర విభాగాల్లో తక్కువ ధరలు ఉన్న వాటిని ఈ సెక్షన్‌లో పొందుపరిచింది. మంగళవారం(సెప్టెంబర్ 23) నుంచి గ్రేట్ ఇండియా ఫెస్టివల్ సేల్ ప్రారంభం కానుండటంతో అమెజాన్ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రైమ్ సభ్యులకు సెప్టెంబర్ 22 అర్ధరాత్రి నుంచే ముందస్తు యాక్సెస్ లభిస్తుంది. జీఎస్టీ స్టోర్ బ్యాడ్జ్ వల్ల కస్టమర్లు తగ్గిన పన్ను ఆఫర్లను సులభంగా గుర్తించడం, షాపింగ్ చేయడానికి వీలవుతుంది.

## శ్రీశైల మహాక్షేత్రంలో యాగశాల ప్రవేశంతో వైభవంగా ప్రారంభమైన దసరా ఉత్సవాలు

**వేద న్యూస్ డెస్క్:**

శ్రీశైలం సెప్టెంబర్ 23 : శ్రీశైల మహక్షేత్రంలో దసరా మహోత్సవములు సోమవారం నాడు వైభవంగా యాగశాల ప్రవేశంతో ఉదయం ప్రారంభమయ్యాయి. పదకొండు రోజులపాటు జరిగే ఈ మహోత్సవాలు అక్టోబరు 2తేదీతో ముగియనున్నాయి. సంప్రదాయాన్ని అనుసరించి శాస్త్రోక్తంగా నిర్వహించబడే ఈ ఉత్సవాలలో ప్రతిరోజు శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు,శ్రీ అమ్మవారికి విశేష అలంకరణలు, ప్రత్యేక నవావరణ పూజలు, స్వామిఅమ్మవార్లకు వాహనసేవలు, చండీహోమం, రుద్రహోమం, జపములు, పారాయణలు జరుపబడుతున్నాయి.

ఆలయ ప్రవేశం

ఉత్సవ నిర్వహణలో భాగంగా ముందుగా కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు దంపతులు, ఉభయ దేవాలయాల ప్రధానార్చకులు, స్థానాచార్యులు, అర్చకస్వాములు, వేదపండితులు,అధికారులు ఆలయ ప్రవేశం చేశారు. సంప్రదాయబద్ధంగా పసుపు, కుంకుమలు, ఫలపుష్పాదులతో ఆలయ ప్రవేశం చేయడం ఈ ఉత్సవాలకు నాందిగా ఈ ఉదయం 9.00 గంటలకు అమ్మవారి ఆలయమండపంలో యాగశాలప్రవేశం, గణపతిపూజ, దీక్షాసంకల్పం, కంకణపూజ, కంకణధారణ, ఋత్విగ్వరణం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అనంతరం అమ్మవారి యాగశాలలో అఖండదీపస్థాపన, వాస్తుపూజ, మండపారాధనలు, చండీకలశస్థాపన, శ్రీచక్రార్చన, నవగ్రహజపాలు, చతుర్వేద పారాయణలు, చండీసప్తశతి, మహావిద్యా పారాయణలు, సూర్యనమస్కారాలు జరిగాయి. అదేవిధంగా స్వామివారియాగశాలలో యాగశాలప్రవేశం, గణపతిపూజ, శివసంకల్పం, అఖండ దీపస్థాపన, వాస్తుపూజ, మండపారాధనలు, రుద్రకలశస్థాపన కార్యక్రమాలు జరిగాయి. ఉత్సవ సంకల్పం : లోకకల్యాణం కోసం నిర్వహించబడే ఈ ఉత్సవ సంకల్పంలో అతివృష్టి, అనావృష్టి నివారించబడి, సకాలములో తగినంత వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, దేశం సుభిక్షంగా ఉండి, సుఖశాంతులు విలసిల్లాలని, అకాల మరణాలు సంభవించకుండా ఉండాలని, జనులందరికీ



సుఖసంతోషాలు కలగాలని పేర్కొనబడింది.

గణపతిపూజ సంకల్పపఠనం తరువాత ఉత్సవాలు నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడింది. గ్రామోత్సవంలో కళారూపాలు నాదస్వరం, కేరళ చండీ మేళం, కొమ్ము, కోయ నృత్యం, థయ్యం (సంప్రదాయ నృత్యం), విళక్కు (సంప్రదాయ నృత్యం), స్వాగత నృత్యం (సంప్రదాయ నృత్యం), కోలాటం, రాజభటుల వేషాలు, జానపద పగటి వేషాల ప్రదర్శన, అశ్వ ప్రదర్శన, డమరుకం, చిడతలు, శంఖం, పిల్లన్నగ్రోవి, శంఖం, త్రిశూలం, జేగంట, కంచుడోలు, కొమ్ము, తాళాలు, చెక్కభజన, చిడతలు, శంఖం, అమ్మవారి వేషం, తప్పెట చిందు, డోలు విన్యాసం, వీరభద్ర డోలుకుణిత కన్నడ జాపద కార్యక్రమము

## 375 వస్తువుల ధరలు తగ్గుతాయ్

**వేద న్యూస్ డెస్క్:**

గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (జీఎస్టీ) సంస్కరణలు సెప్టెంబర్ 22, 2025 నుంచే అమలులోకి వస్తున్నాయి. ఈనెల మొదటి వారంలో వస్తు సేవల పన్ను మండలి కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. 5, 18 శాతం పన్ను శ్లాబులను కొనసాగిస్తూ 12, 28 శ్లాబులను తొలగించింది. దీంతో సెప్టెంబర్ 22 నుంచి 5, 18 శాతం పన్ను శ్లాబులే అమలు అవుతాయి. దీంతో ఏకంగా 375 రకాల వస్తువుల ధరలు తగ్గనున్నాయి. ఈ జాబితాలో డైరీ ప్రొడక్ట్స్, కార్లు, ఔషధాలు, వంట సామగ్రి నుంచి ఎలక్ట్రానిక్స్ వరకు చాలా కేటగిరీల వస్తువులు ఉన్నాయి. ఏ వస్తువుల ధరలు తగ్గుతున్నాయి? ముఖ్యమైన వాటి జాబితా ఇప్పుడు మనం తెలుసుకుందాం. ఆహార పదార్థాల జాబితాలో పాలతో ఉన్న పానియాలు, ఘనీభవించిన పాలు, బిస్కెట్లు, కార్న్ ఫ్లేక్స్, సీరల్స్, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్, డ్రై ఫ్రూట్స్, ఫ్రూట్ పల్ప్, ఫ్రూట్ జూస్, నెయ్యి, ఐస్ క్రీమ్, జామ్, ఫ్రూట్ జెలీస్, కెచప్, ఉప్పు, పనీర్, పాస్ట్రీ, మాంసం, ప్యాకేజ్డ్ కొబ్బరీ నీళ్లు ఉన్నాయి.

షేవ్ లోషన్, ఫేస్ క్రీమ్, ఫేస్ పౌడర్, హెయిర్ ఆయిల్, షాంపూ, షేవింగ్ క్రీమ్, టాల్కమ్ పౌడర్, టూత్ బ్రస్, టాయిలెట్ సబ్బులు వంటివి ఉన్నాయి. ఎయిర్ కండీషనర్లు, డిష్ వాషర్స్, టీవీలు, వాషింగ్ మెషన్స్ ఉన్నాయి. డయాగ్నస్టిక్ కిట్లు, గ్లూకో మీటర్లు వంటి మెడికల్ డివైజులపై జీఎస్టీ 5 శాతానికి తగ్గుతుంది. దీంతో వాటి ధరలు తగ్గుతాయి. వాటిపై ఎంఆర్‌పీ ధరలను తగ్గించాలని కేంద్రం ఫార్మసీలను ఆదేశించింది. బార్బర్స్, ఫిట్‌నెస్ సెంటర్స్, హెల్త్ క్లబ్స్, సెలూన్స్, యోగా కేంద్రాల వంటి వాటిపై జీఎస్టీ తగ్గుతుంది. వాటి ధరలు దిగివస్తాయి. ఇంటి కొనుగోలుదారులు లేదా నిర్మాణదారులకు జీఎస్టీ ద్వారా భారీగా ప్రయోజనం కలగనుంది. సిమెంట్ ధరలపై జీఎస్టీ 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గుతుంది.

## అలా అయితేనే పాకిస్థాన్ జట్టు గెలవగలదు.. ఇమ్రాన్ ఖాన్ సంచలన వ్యాఖ్యలు.



**వేద న్యూస్ డెస్క్:**

ఆసియా కప్‌లో వరుసగా రెండు సార్లు టీమిండియా చేతిలో ఓడిపోయిన పాకిస్థాన్ జట్టుపై ఇంటా బయటా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి . ఆ జట్టు అభిమానులు, మాజీ ఆటగాళ్లు కోపంతో మండిపోతున్నారు. పాక్ ఓటములపై పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ కూడా స్పందించారు. పాకిస్థాన్ గెలవాలంటే ఏం చేయాలో చెబుతూ వ్యంగ్యంగా కామెంట్స్ చేశారు. ఈ విషయాన్ని ఇమ్రాన్ ఖాన్ సోదరి అలీమా ఖాన్ సోమవారం వెల్లడించారు. 'ఆసియా కప్‌లో భారత్ చేతిలో పాకిస్థాన్ వరుసగా రెండు సార్లు ఓడిపోవడం గురించి నా సోదరుడికి చెప్పాను. భారత్‌పై పాకిస్థాన్ గెలవాలంటే.. పీసీబీ ఛైర్మన్ నఖ్వీ, ఆర్మీ ఛీఫ్ ఆసిఫ్ మునీర్ ఓపెనర్లుగా బరిలోకి దిగి, అంపైర్లనందరినీ మనవాళ్లను పెట్టుకోవాలని ఇమ్రాన్ అన్నారు. అసమర్థత, బంధుప్రీతితో పాకిస్థాన్ క్రికెట్‌ను నఖ్వీ నాశనం చేశాడని ఇమ్రాన్ బాధపడ్డారు. పాక్ ఆడుతున్న తీరు చూస్తే చాలా అవమానకరంగా ఉంది' అని అలీమా ఖాన్ సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు . పాకిస్థాన్ ప్రధానిగా ఉన్న సమయంలో ఇమ్రాన్ ఖాన్ అవినీతికి పాల్పడినట్టు ఆరోపణలు ఎదుర్కొంటూ ప్రస్తుతం జైలులో ఉన్నారు. 2023 ఆగస్ట్ నెలలో ఇమ్రాన్ ఖాన్‌ను అరెస్ట్ చేశారు.



## భారత పర్యటనకు బోల్ట్

**వేద న్యూస్ డెస్క్:**

జమైకన్ చిరుత ఉసేన్ బోల్ట్ భారత పర్యటనకు రానున్నాడు. వచ్చేనెల 1న అతడు ముంబైలో జరిగే ఒక ఫుట్‌బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్‌కు హాజరుకానున్నాడు. పూమా నిర్వహిస్తున్న ఈ ఈవెంట్‌లో బెంగళూరు ఫుట్‌బాల్ క్లబ్ (ఎఫ్‌సీ), ముంబై సిటీ ఎఫ్‌సీ మధ్య జరుగబోయే మ్యాచ్‌కు బోల్ట్ హాజరవుతాడు.

## కొరియా ఓపెన్ బరిలో ప్రణయ్

**వేద న్యూస్ డెస్క్:**

నిలకడలేమి ఆట తీరుతో కొద్దికాలంగా ఇబ్బంది పడుతున్న భారత స్టార్ షట్లర్ హెచ్‌ఎస ప్రణయ్ కొరియా ఓపెన్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌కు సిద్ధమవుతున్నాడు. మంగళవారం నుంచి మొదలయ్యే ఈ టోర్నీ సింగిల్స్‌లో ప్రణయ్‌తో పాటు యువ షట్లర్ ఆయుష్ శెట్టి, కిరణ్ జార్జ్ కూడా పోటీ పడనున్నారు. భారత స్టార్ డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ ద్వయం ఈ టోర్నీ బరిలో లేకపోవడంతో ప్రణయ్, ఆయుషపైనే పతక అంచనాలు నెలకొన్నాయి. మహిళల సింగిల్స్‌లో అనుపమ ఉపాధ్యాయ, మిక్స్‌డ్ డబుల్స్‌లో మోహిత్, లక్షిత భారత్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073